జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 6-7-2024
పేజీలు :8



## ఓటమికి నిరుత్సాహ పడొద్దు

- పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులకు అవగాహన కల్పించిన కలెక్టర్
- లక్ష్య సాధనకు అవకాశాలను విజయాలుగా మలచుకోవాలి
- జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ





2 లో

## నేడు జిల్లాకు ఎంపీ రఘురాం రెడ్డి

### ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి



**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. ఢిల్లీలోని 18వ లోక్ సభలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకాంం చేశాక.. జూన్ 24 నుంచి కొనసాగిన తొలి విడత పార్లమెంట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొని ఇక్కడికి వస్తున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం 11గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. తన భారీ విజయానికి సహకరించిన పార్టీ పెద్దలు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. అనంతరం ఉదయం 11:30గంటల నుంచి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని బ్లూ సీ విల్లా నివాసంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎంపీ రఘురాం రెడ్డిని కలవొచ్చు. పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఎంపీ ఓ ప్రకటనలో తెలిపారు.



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

- ప్రైవేటు బాట పడుతున్న ఆసుపత్రి వైద్యులు
- 11 గంటలు దాటితే ఎక్కడి వారు అక్కడే గప్‌చుప్
- తగ్గుతున్న ఔట్ పేషెంట్లు.. ఇన్‌పేషెంట్ల సంఖ్య
- అత్యవసర వైద్య సేవలపై వెనుకడుగు వేస్తున్న వైద్యులు
- మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకున్న సంఘటన
- అన్ని విభాగాలలోనూ పూర్తి స్థాయిలో అందని వైద్య సేవలు
- జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే ఆసుపత్రిలో గాడిలో పడనున్న వైద్యం

2లో







## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అరకొర వైద్యం



**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:**

నిరుపేదలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా ఆసుపత్రిలో అరకొర వైద్యంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. జిల్లా ఆసుపత్రిని పర్యవేక్షించాల్సిన సూపరింటెండెంట్ వైద్య సేవలపై దృష్టి సారించకపోవడంతో ఈ ప్రభావం జిల్లా ప్రజలపై చూపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొంది. గతంలో జిల్లా ఆసుపత్రిలో రోజుకు 700 నుంచి 800 వరకు ఓపీ సేవలు ఉండగా ప్రస్తుతం సగానికి పడిపోయింది. ఇన్ పేషెంట్ల సంఖ్య కూడా నానాటికీ తగ్గుతోంది. వైద్య పరీక్షలకు సంబంధించి టీ హబ్, ఎక్స్‌రే ల్యాబ్, సిటీ స్కాన్, రేడియాలజీ హబ్ వంటివి పూర్తి స్థాయిలో పనిచేయకపోవడంతో జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది.

# బొగ్గు వేలం ఆపే వరకు పోరాటం

**కలెక్టరేట్ వద్ద లెఫ్ట్ ఆందోళన**

**మద్దతుగా నిలిచిన కార్మిక సంఘాలు**




**ఖమ్మం టౌన్, జూలై 5 ప్రజా జ్యోతి:** బొగ్గు బ్లాకుల వేలం నిలిపి వేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ పార్టీల నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ఉవ్విళ్లు ఊరుతుందన్నారు. ఇప్పటికే ఖ్యాతిగడించిన సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఖనిజ సంపదను అప్పగించేందుకు పూనుకుందని వామపక్ష నేతలు ఆరోపించారు. వందేళ్ల పైబడి చరిత్ర కలిగిన సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పాదన జరుగుతుందని యేటా కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జిస్తున్న సింగరేణిని కాదని తెలంగాణలోని బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తు న్నామన్నారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు నిక్షేపాల వెలికితీతను సింగరేణికే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణి క్రమేపి నిర్వీర్యమైందని సింగరేణి నిర్వీర్యతకు పాలక వర్గాలే కారణమని వారు ఆపించారు. లక్ష మంది కార్మికులతో భాసిల్లిన సింగరేణి ఇప్పుడు 40వేల మంది కార్మికులకు దిగజారిందని ఈ పరిస్థితి నుంచి సింగరేణిని పరిరక్షించాలంటే బొగ్గు బ్లాకుల కేటాయింపే ఏకైక మార్గమన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు కేటాయించారని మరికొన్ని బొగ్గు బ్లాకులను కేటాయించాలని చూస్తే సహించబోమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బొగ్గు బావుల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు సిద్ధం కావాలన్నారు. చర్చల ద్వారా పని జరగనప్పుడు ఆందోళన ఒక్కటే మార్గమని వారు తెలిపారు. బిజెపి బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకోని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జునిమియా, సిపిఎం నాయకులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీను, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆవుల అశోక్, సివై పుల్లయ్య, కె. అర్జునరావు, సిపిఐ, సీసీఎం, న్యూడెమోక్రసీ నాయకులు ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, కింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దండు ఆదినారాయణ, ఏపూరి రవీంద్రబాబు, శివరామకృష్ణ, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీ నారాయణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, ఎనికి సైదులు, శ్రీనివాస్, బి. యాకయ్య, మీరా, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమికి నిరుత్సాహ పడొద్దు

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకుల మధ్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ అవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని నిర్వహణ బాధ్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని, తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగా అప్పగించాలని ఆయన అన్నారు. కావాల్సిన స్టడీ మెటీరియల్ వివరాలు సమర్పిస్తే, అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అరకొర వైద్యం

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** అనుబంధ ఆసుపత్రి.. ఇక్కడ అన్ని రకాల వైద్యపరీక్షలు చేసేందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా అవసరమైన. వైద్య నిపుణులైన ప్రొఫెసర్లు ఉన్నారు. కాని ప్రజలకు మాత్రం పూర్తి స్థాయి వైద్య సేవలు అందని పరిస్థితి నెల కొంది. ఇందుకు సవాలక్ష కారణాలు ఉన్నాయి. ప్రధానంగా ఆసుపత్రిని నడిపించే సూపరింటెండెంట్ సమర్థవంతంగా పని చేయకపోవడం ఇది రోగులపై ప్రభావం చూపుతోంది. ఆసుపత్రిలో పని చేసే ప్రొఫెసర్లు, వైద్య నిపుణులు సకాలంలో ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడం, హాజరైనా కొద్ది గంటల పాటే ఆసుపత్రిలో ఉండి బయటికి వెళ్లిపోవడం సర్వ సాధారణంగా మారింది. గతంలో పని చేసిన సూపరింటెండెంట్లు ఉదయం తొమ్మిది గంటల నుంచేసాయంత్రం ఐదు గంటల వరకు పూర్తి స్థాయిలో పని చేసే వారు. కాని ప్రస్తుత సూపరింటెండెంట్ ఆసుపత్రిలో పని చేసే వైద్య నిపుణులు, సిబ్బందిపై పర్యవేక్షణ కొరవడటంతో ఎవరు ఎప్పుడు విధులకు హాజరవుతారో.. ఎప్పుడు ఆసుపత్రి నుంచి వెళ్లిపోతారో.. అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఫలితంగా రోగులకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందక ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, అందుకు అవసరమైన వైద్య పరీక్షలకు ఆధునిక పరికరాలు, లక్షల వ్యయంతో ప్రొఫెసర్లు, వైద్యులను ప్రభుత్వం నియమించింది. ఇంత భారీ స్థాయి నిధులు ఖర్చు చేస్తున్నా జిల్లా ప్రజలకు మాత్రం అరకొర వైద్యం మాత్రమే అందుతోంది. ఆసుపత్రి వైద్య సేవలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు దృష్టి సారిస్తే ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అక్కడ పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరుకు సంబంధించి సమస్యలు వారు తెలుసుకునే అవకాశాలు ఉన్నాయి.

# మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు

**ఇందిరమ్మ డైరీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన అధికారులు**



**బోనకల్,జులై 5,ప్రజా జ్యోతి:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మధిర నియోజకవర్గం పరిధిలో బోనకల్ మండల కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిరకాల స్వప్నమైన ఇందిరమ్మ డైరీ నెలకొల్పనున్న విషయం తెలిసిందే,అందులో భాగంగా మండల కేంద్రంలో నిర్మించనున్న ఇందిరా డైరీ నిర్మాణ స్థలాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,పిడి సన్యాసయ్య శుక్రవారం మండల అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ నిర్మాణ స్థలం సరిహద్దు చుట్టూ ప్రాంతంలో చెట్లను నాటించాలని, రైతులతో మరో పంట వేయకుండా మాట్లాడాలని, సరిహద్దు చుట్టూ చెట్లను నాటించే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.అనంతరం మండల కేంద్రంలో స్నేహాంజలి మండల సమైక్య కార్యాల యంలో ఇందిరా డైరీ నిర్మాణం జరిగి పై మధిర నియోజక వర్గం పరిధిలో 5 మండలాల ఐకెపి సిబ్బంది వెటర్నరీ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీడి షేక్ నూరుద్దీన్, మధిర పశుసంవర్ధక శాఖ ఏడిఏ పుండరీ బాబు,డిపిఎం లు దర్గయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రేవతి, పద్మ, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు, గిర్దవర్ గూగుల్ లక్ష్మణ్, ఏపిఎం యద్దనపూడి పద్మలత,మండల పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్, ఐదు మండలాల పశు వైద్యాధికారులు,ఏపీఎం లు, సీసీలు, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి రమణ, కోశాధికారి లలిత, సభ్యురాలు లక్ష్మీ ,డైరీ ఏపిఎం లక్ష్మణ్,ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఈసి బండి సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.ద

# అక్రమ అరెస్టులు సరికాదు.

**సేవాలాల్ సేన కూసుమంచి మండల అధ్యక్షులు వడిత్య బాలకృష్ణ నాయక్**

**కూసుమంచి జూలై05 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరించి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ సాధనకై టీఎస్ ఎస్ఎస్ పి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ పిలుపు ఇచ్చిన సేవాలాల్ సేన వ్యవస్థాపకులు భూక్య సంజయ్ నాయక్ పిలుపుమేరకు శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల అధ్యక్షులు వడ్యా బాలకృష్ణ నాయక్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రాజ్ కుమార్ గిరిజన నాయకులు బానోత్ హనుమా, హలవత్ రామారావు,బానోత్ రవీందర్ నాయక్ లను ముందస్తుగా కూసుమంచి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం అరెస్ట్ చేశారు.గిరిజన నాయకులు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



## ప్రజల సహకారంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి**




**ముదిగొండ జూలై 05(ప్రజా జ్యోతి) :** గ్రామాల్లో వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ప్రజల సహకారంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ స్వామి అన్నారు. ముదిగొండ రైతువేదికలో సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో శు క్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి పైపులైన్ల మరమ్మతు, వాటర్ ట్యాంకులను శుభ్రం చల్లించటం, క్లోరినేషన్ చేయడం ద్వారా ప్రత్యేక చర్యలు పంచాయతీ అధికారులతో పాటు, వైద్య, అంగన్వాడీ, డ్వాక్రా సిబ్బంది బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఎంపిపి సామినేని హరి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తలుపై, పలు సూచనలు, సలహాలతో అవగాహన కల్పించారు. ఈ సమా వేశంలో మండల వైద్యాధికారులు అంకం అరుణదేవి,కె ధర్మేంద్ర, విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారిణి ఎం రాధ,ఎంపీఓ పి సూర్య నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయరాజు, పంచాయతీ కార్య దర్శులు, వైద్య, డ్వాక్రా, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రోగ్రాంను జయప్రదం చేయండి...దాసరి

**సత్తుపల్లి జులై05 ప్రజా జ్యోతి ఆర్. సి:** మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లు హాజరవుతున్నారని మండల పరిషత్ ఉప అధ్యక్షుడు దాసరి వెంకటరామిరెడ్డి రాజకుమారి (చిట్టి నాయన) ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 నిమిషాలకు దాసరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బేతుపల్లి చెరువు ఘాట్,10:30 నిమిషాలకు దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ, అదే పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమం కలదని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు తెలిపారు.



# యాదవ రైతు కు తక్షణమే న్యాయం చేయాలి

**యాదవ సంఘం నాయకులు**

**చిలకల వెంకట నరసయ్య, మేకల మల్లిబాబు**

**కారేపల్లి జులై 5 ప్రజా జ్యోతి:** యాదవ రైతుకు తక్షణమే న్యాయం జరగాలని యాదవ సంఘం నాయకులు చిలకల వెంకట నరసయ్య మేకల మల్లిబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మండలం లో ఉసిరికాయలపల్లి రెవిన్యూ లో పచ్చిపాల భద్రయ్య వ్యవసాయ భూమి ఒక యకరంన్నర భూమిని అక్రమంగా మాజీ ఆర్టిఐ కమిషనర్ శంకర్ నాయక్ గత బి.అర్. యస్ పభుత్వం లో తన కున్న పదవిని అడ్డుపెట్టుకొని అధికారులను తప్పు దారి పట్టించి తప్పుడు సర్వే నంబర్స్ క్రియేట్ చేసి తప్పుడు పాస్ బుక్స్ తో కబ్జా చేసి స్వాదినపర్చుకున్నాడు . వారసత్వం గా వస్తున్న పచ్చిపాల భద్రయ్య భూమి పోయింది అని తీవ్ర మనస్తాపంతో గురువారం అట్టి భూమిలో పురుగుల మందు తాగి ఆత్మ హత్య ప్రయత్నం చేసుకున్న భద్రయ్య న్యాయం జరగాలని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. జిల్లా యాదవ సంఘం నాయకులు చిలకల వెంకట నరసయ్య, మేకల మల్లిబాబు యాదవ్.జిల్లా యాదవ్ సంఘం నాయకులు చిత్తారి



సింహాద్రి యాదవ్ లు ఖమ్మం ఆస్పత్రిలో వైద్యం చేయించు కుంటున్న భద్రయ్యను శుక్రవారం పరామర్శించారు .ఆనాడు బి.అర్.యస్ పార్టీ నీ అడ్డుపెట్టుకొని రైతు భూమిని కబ్జా చేసిన శంకర్ నాయక్ పై క్రిమినల్ కేసులు పెట్టి చర్య తీసుకోవాలని యాదవ సంఘం నుండి డిమాండ్ చేస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు.మల్లెల నాగేశ్వరరావు. దేగల ఉపేందర్. మల్లేష్.ఉసిరికాయలు పల్లి మాజీ సర్పంచ్ బన్సి లాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై ప్రత్యేక సమావేశం

**పెనుబల్లి, జులై 05 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీడీవో అధ్యక్షతన సీజనల్ వ్యాధుల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్ ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించుటకు తీసుకొనవలసిన చర్యలను ప్రణాళికలను తెలియజేసినారు. అందరు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడు ముఖ్యంగా ప్రాణాంతక వ్యాధి అయిన డెంగ్యూ ప్రబలకుండా నివారించుకోవచ్చు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆపరేషన్ డెంగ్యూ ప్రతిజ్ఞ అందరితో చేయించినారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కలిగి ఇతరులకు కల్పిస్తూ ఉండాలని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతే ప్రాణాంతక వ్యాధుల నివారణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, మెడికల్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏపీవో నాగ పుల్లారావు, హెల్త్ సూపర్వైజర్స్ లు ప్రకాష్ రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, నిర్మల కుమారి, ఎం. హెచ్.ఎల్.పి అలేఖ్య, కవిత, అశోక్, తిరుపతమ్మ, పుల్లమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఏ.యన్.ఎం లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.







# దివ్యాంగుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దివ్యాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట విహెచ్పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం ఆధ్వ ర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు దివ్యాం గులకు ఆసరా పింఛన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అలాగే ఆరు గ్యారంటీల పథకంలో విక లాంగులకు పాటినిత్యం కల్పించాలని బస్సు సౌకర్యం, డబల్ బెడ్ రూమ్స్, ఇల్లు, ఇళ్ల స్థలాలు, తెల్ల రేషన్ కార్డులు అమలులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే బ్యాక్ లాక్ ఉద్యోగాలు ప్రతి శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్ మొత్తాన్ని ఇవ్వాలని ఎటువంటి స్యూర్టి లేకుండా సంక్షేమ రుణాలు ఇచ్చి వికలాంగుల చిరు వ్యాపారం కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, విహెచ్పిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తురుగంటి అంజయ్య మాదిగ, నగర అధ్యక్షులు తురుగంటి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు భాకి శ్రీను మాదిగతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలకీడు సీతారాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి గుడిబండ్ల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీను, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు మాగంటి శివకుమార్ , జిల్లా నాయకులు తురుగంటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

## ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడి



**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపి ాధ్యాయులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ నిర్మాతలను తయారుచేసే బాధ్యతను విద్యాశాఖ స్వీకరిస్తున్నదని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేది విద్యాశాఖ అని ఆయన అన్నారు. ఒక పిల్లవాడి జీవితాన్ని మార్చే అవకాశాన్ని ఎన్నడూ జారవిడవవద్దని ఆయన అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80 శాతం పైన హాజరు వాళ్లను, 50 నుండి 80 శాతం మధ్య హాజరు, 50 శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి, 50 నుండి 80 శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు హాజరయ్యేలా, సమయానికి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజూ ఉపాధ్యాయుల హాజరు నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలు తమను గమనిస్తున్నారనే భావన మనలో ఉండాలన్నారు. బోధనపై దృష్టి పెట్టాలని, టిఎల్ఎం ల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై, అంశంపై బెస్ట్ టిఎల్ఎం లను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటివద్ద తల్లిదండ్రులు, తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పిటిఎం లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎం లకు తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువుపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి, తల్లిదండ్రులకు చూపాలన్నారు. ఫిజికల్ డైరీ సాధ్యమైతే నిర్వహించాలని, వాట్సాప్ డైరీ అయినా చేపట్టాలని ఆయన అన్నారు. తరగతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే, ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ కె. భూలక్ష్మి, డిసిఇబి కార్యదర్శి జి. నారాయణ, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సొరక్షించండి... డాక్టర్ మటా

**సత్తుపల్లి జులై05 ప్రజా జ్యోతి ఆర్. సి :** నాటిన ప్రతి మొక్క వృక్షమవ్వాలని,వృక్షమయ్యే వరకు సంరక్షణ చర్యలు చేపడతామని తెలిపారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని తామర చెరువు, పరిసరాలలో వనమహోత్సవంలో భాగంగా టియూడబ్ల్యూ.జే(ఐ.జే.యూ) అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో మొక్కలను నాటారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిదిగా హజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం మొక్కలను ప్రెస్ క్లబ్ బాద్యులు,కౌన్సిలర్లు,వార్డు ఆఫీసర్లతో కలిసి మట్టా దయానంద్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు మొక్కల సంరక్షణ బాద్యతలు చూడాలని,నూతనంగా గృహాలు నిర్మించే వారు కనీసం 4 మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని,నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు తెచ్చి నాటాలని సూచించారు.వన మహోత్సవం మాటలకే పరిమితం కాకుండా ప్రతి మొక్కను వృక్షంలా మార్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి,వార్డు కౌన్సిలర్ కంటే



నాగలక్ష్మి, నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు,కమల్ పాషా,పింగళి సామ్యేల్, ఆనంద్, అక్కిరెడ్డి,రవీందర్ రెడ్డి,మురళి రెడ్డి,జీవన్, శేఖర్, కుమారి, ప్రెస్ క్లబ్ అద్యక్షుడు బి.వి రామారావు, సభ్యులు సతీష్, మునీర్, కిరణ్,బత్రా శ్రీనివాస్, శ్రీకాంత్, పూరేటి శ్రీను,కిరణ్,కోటా అశోక్ రాజా, ఐ.శ్రీను,కమీషనర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట పైరులను పరిశీలించిన ఏఈవో నాగుల్ మీరా..

**తల్లాడ, జులై 5 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని కొత్తవెంకటగిరి గ్రామంలో పచ్చిరొట్ట పైరులను గ్రామ విస్తరణ అధికారి షేక్. నాగుల్ మీరా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. అధిక మోతాదుల్లో రసాయన ఎరువులు వాడటంతో భూభౌతిక స్థితి క్షీణించి పోతుందని, ఈ పరిస్థితుల్లో సారాన్ని పెంపొందించడానికి సమస్యాత్మక నేలలను పునరుద్ధరించడానికి పచ్చి రొట్ట ఎరువుల వాడుక అత్యంత ఆవశ్యకత అని వివరించారు. నేలకు నీటిని, పోషక పదార్థాలను నిల్వ ఉంచుకునే శక్తి పెరిగి మొక్కల వేర్లకు గాలి, నీరు, పోషకాలు బాగా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాకలపాటి



వీరభద్రరావు, దిరిశాల సత్యనారాయణ , రామకృష్ణ చారి, వీరభద్రరావు, నరసింహారావు, రైతులు ఉన్నారు.



## గృహ నిర్మాణ అనుమతికి 41 లక్షల చెల్లింపు.

**సత్తుపల్లి జులై 05 ప్రజా జ్యోతి. ఆర్. సి:** సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించే గృహ నిర్మాణాలు కిష్టారంలో నిర్మించుట గురించి సింగరేణి యాజమాన్యం కిష్టారం గ్రామపంచాయతీ డెవలప్మెంట్ స్కీం ప్రకారం సింగరేణి నుండి 41,70,000 లక్షల రూపాయల చెక్కును గురువారం ఎంపీడీవో చిన్న నాగేశ్వరావు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీకి వచ్చిన ఆదాయాన్ని గ్రామసభ నిర్వహించి గ్రామంలో అభివృద్ధి కోసం వీటిని వినియోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ నరసింహారావు, రవికుమార్ కార్యదర్శి రవిలు ఉన్నారు.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన మండల అధికారులు



**కారేపల్లి జులై 5 ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ ఆలియా తండాకు చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య గురువారం పురుగుల మందు సేవించిన భూమిని, ఆ సంఘటన జరిగిన స్థలాన్ని, మండల అధికారులు ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఎస్సై ఎన్. రాజారాం శుక్రవారం పరిశీలించారు. ఆ భూమి వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అక్కడకు చేరుకున్న పలువురు గ్రామస్తులు, రైతులు ఆ భూమికి సంబంధించిన పట్టా కాగితాలను అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎస్సై మాట్లాడుతూ ఈ భూవివాదంపై విచారణ జరిపిన అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరై జార్జ్, పలువురు రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి... చైర్మన్ కూసంపూడి.

**సత్తుపల్లి జులై 05 ప్రజాజ్యోతి ఆర్సి :** పట్టణంలోని మున్సిపాలిటీ లో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని గురువారం కార్యాలయంలో చైర్మన్ కూసం పూడి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు అందరూ హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు నీటి కష్టాలు లేకుండా చేయాలన్నారు.23 వార్డులలో శానిటైజేషన్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రిక్ విభాగాల యందు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కుక్కల బెడద లేకుండా చూడాలని తగు అంశాలపై చర్చించి కౌన్సిలర్ ల సలహాలు తీసుకొని పరిశుభ్రతకు ముందుకు అడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు ప్రభుత్వంచేయూత

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** దివ్యాంగులకు ప్రభుత్వం నుండి చేయూతను అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో దివ్యాంగులు, జిల్లా కలెక్టర్ ను కలిసి ఉపాధికి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పరంగా దివ్యాంగులకు ప్రత్యేక అవకాశాలు కల్పించబడినట్లు తెలిపారు. వివిధ శాఖలలో అవకాశాలను బట్టి దివ్యాంగులకు ఉపాధికల్పన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**సత్తుపల్లి జులై05 ప్రజా జ్యోతిఆర్.సి :** నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఉదయం 8.గం ల నుండి 11.00 వరకు 33/11 కె.వి గంగారం ఉపకేంద్రం మరమ్మతుల కారణముగా గంగారం సెక్షన్ ఇంజనీరింగ్ కాలేజ్, గంగారం, బేతుపల్లి, తాళ్ళమడ, రామ గోవిందపురం మరియు ఎంవి పాలెం క్రాస్ రోడ్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలుగును .కావున వినియో గదారులు సహకరించగలరని రూరల్ ఏఈ సుజాత గురువారం తెలిపారు.

## సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** జులై 9 నుండి సెప్టెంబర్ 24వ తేదీ వరకు నిర్ణయించిన తేదీల ప్రకారం సదరం క్యాంపులను సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రకటనలో తెలిపారు. శారీరక వైకల్యం, దృష్టిలోపం, వినికిడి (చెవిటి, మూగ), మరియు మానసిక వికలాంగులు నిర్ధారణ పరీక్షలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించకోవాలని తెలిపారు. దివ్యాంగులు మీ సేవ కేంద్రాలకు వెళ్లి సదరం వైకల్యం అంచనా మరియు ధ్రువీకరణ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. దినికోసం ఆధార్ జీరాక్స్, పాస్ ఫోటో ను మీ సేవ కేంద్రంలో అందజేయాలి.

## బోజడ్ల సూర్యరావు ను పరామర్శించిన సిపిఐ నాయకులు

**ఖమ్మం టౌన్, జూలై 5 ప్రజా జ్యోతి:** సిపిఐ సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యరావు కాలు కి గాయమై అగ్రహారం గ్రామంలో తన కుతుర్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని సిపిఐ జిల్లా నాయకులు పోటు ప్రసాద్, ఏఐటీసి నాయకులు మరియు తెలంగాణ రాష్ట్ర సహకార ఉద్యోగుల అసోసియేషన్ కనకం జనార్దన్, సిపిఐ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వరరావు, జితేందర్, ఎస్‌కేజాన్ మియా, బోజెడ్ల ప్రభాకర్ రావు, ప్రసాద్ రావులు స్వయంగా వెళ్లి బోజెడ్ల సూర్యారావు ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని చెప్పి, సిపిఐ పార్టీకి సూర్యం సేవలు మరువలేమని ఇలాంటి వ్యక్తి ఈ సమాజానికి అవసరం అని అన్నారు .



# రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి:** నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది, పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు, తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు



తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్ధతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు. వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసు కుని, వారికి సమాధానాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# రైతు ఆత్మహత్యయత్నకారకులను శిక్షించాలి

**కారేపల్లి జూలై 5 ప్రజా జ్యోతి :** రెవిన్యూలోని లోసుగులను ఆసరా చేసుకుని పేదరైతు భూమిని ఆక్రమించుకోని రైతు ఆత్మహత్యయత్నం కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మండలకమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కారేపల్లిలో సీపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్‌లు డిమాండ్ చేశారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య ఒక ఎకరం ఇరవై గుంటల భూమి పట్టాదారు పాస్ బుక్ కల్గిన సాగు భూమిని మాజీ ఆర్‌టీఐ కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ అతని భార్య లక్ష్మిలు అక్రమించుకుని పేద రైతు కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. శంకర్‌నాయక్ అతని అనుచరులు ట్రాక్టర్లతో గురువారం భద్రయ్యకు చెందిన భూమిని దున్నుతూ వేధింపులకు గురిచేశారని అది తాళ్లలేక, భూమి పోతుందనే వేదనతో రైతు పచ్చిపాల భద్రయ్య చేనులోనే పురుగుమందు త్రాగా





దన్నారు. రైతుల భూములను కబ్జాచేసే బడాబాబుల పట్ల అధికారులు ఉదాసీనత వైఖరి విడాలన్నారు. పచ్చిపాల భద్రయ్యకు ఆత్మహత్యయత్నం కారకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. భూమి వివాదాలను రెవిన్యూ తాత్సర్యం చేకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, వడ్డే అజయ్‌బాబు, సూరబాక ధనమ్మ, లక్ష్మన్, వై.రవి, కే.కొండలరావు, చందర్, మంగయ్య, సైదులు, శోభన్, నాగేశ్వరరావు లు ఉన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ పాలక మండలిని రద్దు చేయాలి

**నూతన కమిటీ లో ఖమ్మం జిల్లా నుంచి ఇద్దరు సభ్యులకు చోటు కల్పించాలి..**

**ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ సంఘం కో ఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్.**

**తిరుమలాయపాలెం, జూలై 5, ప్రజా జ్యోతి :** కాకతీయ యూనివర్సిటీ లో గురువారం నియమించిన పాలక మండలిని రద్దు చేయాలని ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ సంఘం కో ఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యున్న తమైన విశ్వవిద్యాలయంగా



కాకతీయ యూనివర్సిటీకి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, ఇటువంటి కాకతీయ యూని వర్సిటీలో గురువారం నియమించిన పాలక మండలి సభ్యులలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సభ్యులకు చోటు కల్పించకపోవడం ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులుగా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామనీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు 370 కు పైగా ఉన్నత కళాశాలలు ఉన్నాయని సంవత్సరానికి 48 వేల విద్యార్థులు ఉన్నత చదువును కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఖమ్మం జిల్లాలో చదువుతున్నారని, నిన్న నియమించిన కాకతీయ యూని వర్సిటీ పాలకమండలి సభ్యులలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరినీ కూడా పాలక మండలి సభ్యులుగా నీయ మించలేదనీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉన్నారనీ, వారిని సంప్ర దించకుండా ఉన్నత విద్యా కమిటీ అత్యుత్సాహం కనబరిచిందని, తక్షణమే ఖమ్మం జిల్లా నుంచి కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి లో ప్రాతినిధ్యం వహించే విధంగా ఇద్దరు సభ్యులను నియమించాలని, పాలకమండలి నియామ కంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్తామని, నిన్న నియమించిన కమిటీ సభ్యులు అందరూ వరంగల్ జిల్లాకు చెందినవారే ఉన్నారనీ, విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న ఉన్నత విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర మంత్రి వర్యులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లను కోరారు.

# గ్రామాలు తండాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

## గ్రామపంచాయతీలకు వెంటనే నిధులు మంజూరి చేయాలి సిపిఎం మండల కమిటీ

**తిరుమలాయపాలెం, జూలై 5, ప్రజా జ్యోతి :** పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని, గ్రామాలు తండాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిఓ శేషాద్రి కి సిపిఎం పార్టీ మండల కమిటీ వినతి. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామాలు తండాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిఓ శేషాద్రి కి సిపిఎం మెమోరడం సమర్పించడం జరిగింది అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయకపోవడం వల్ల మొత్తం గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని చాలా గ్రామాలలో ట్రాక్టర్లకు డీజిల్ లేక చెత్తను సేకరించకపోవడం వల్ల గ్రామాలు అపరిశుద్ధంగా తయార య్యాయని రెండు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు నిధులు రాకపోవడం వల్ల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని గత ఆరు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క నిధులు కూడా మంజూరు చేయక పోవడం వల్ల గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ట్రాక్టర్లకు డీజిల్ లేకపోవటం వల్ల చెత్తను సేకరించకుండా ఇబ్బందులు పడుతు న్నారని వీధిలైట్లు, మంచినీరు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పంచాయతీలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవటం లేదని



ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి పంచాయతీలకు నిధులు మంజూరు చేసి గ్రామాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు స్పెషల్ అధికారులు గ్రామపంచాయతీల పనులు చేయించమని అడిగితే నిధులు లేవని మేమేమి చేసే పరిస్థితి లేదని వారిపై ఒత్తిడి పెరుగుతుందని వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నిధులు మంజూరు చేసి గ్రామాలు శుభ్రతకు తోడ్పడాలని గ్రామ సీమలు పట్టుకొమ్మలు అ టువంటి గ్రామాలను ఈ రోజుల్లో పట్టించుకోవటం లేదని మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు రాకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారని వెంటనే వాటిని మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు, కె శంకర్, ఏపూరి నరేష్, కె వీరబాబు, ఎన్ వీరబాబు, వెంకటేష్, కె రఘు తదితరులు పాల్గొన్నారు.

# బోజడ్ల సూర్యరావు ను పరామర్శించిన సిపిఐ నాయకులు



**ఖమ్మం టౌన్, జూలై 5 ప్రజా జ్యోతి:** సిపిఐ సీనియర్ నాయకులు బోజడ్ల సూర్యరావు కాలు కి గాయమై అగ్రహారం గ్రామంలో తన కుతుర్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని సిపిఐ జిల్లా నాయకులు పోటు ప్రసాద్, ఏఐటిసి నాయకులు మరియు తెలంగాణ రాష్ట్ర సహకార ఉద్యోగుల అసోసియేషన్ కనకం జనార్ధన్, సిపిఐ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వరరావు, జితేందర్, ఎం కె జాన్ మియా, బోజెడ్ల ప్రభాకర్ రావు, ప్రసాద్ రావులు స్వయంగా వెళ్లి బోజెడ్ల సూర్యారావుని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని సిపిఐ పార్టీకి సూర్యం సేవలు మరువలేమని ఇలాంటి వ్యక్తి ఈ సమాజానికి అవసరం అని అన్నారు.

# సేవాలాల్ సేన కార్యకర్తల అక్రమ అరెస్టుల ఖండన

### సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నెహ్రూ నాయక్

**తిరుమలాయపాలెం, జూలై 7, ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యలపై చలో హైదరాబాద్ కు వెళ్తున్న సేవాలాల్ సేన కార్యకర్తలు, నిరుద్యోగులను అక్రమంగా అరెస్టు ను ఖండిస్తున్నట్లు సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుగులోత్ నెహ్రూ నాయక్ తెలిపారు అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగులందరికీ మెగా డీఎస్సీ ద్వారా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలైనా నిరుద్యోగులనుపట్టించు కోకపోవటంతో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు భూక్య సంజీవ్ నాయక్ పిలుపుమేరకు చలో హైదరాబాద్ ర్యాలీకి వెళుతున్న సేవాలాల్ సేన కార్యకర్తలు, నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం హేయ మైన చర్యని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



సేవాలాల్ సేన పాలేరు నియోజకవర్గ కోకన్వీనర్ భూక్య బద్రి నాయక్, సేవాలాల్ సేన మండల కో కన్వీనర్ బానోత్ శంకర్, మండల అధ్యక్షులు ఇస్లావత్ బావ్ సింగ్, బానోత్ రవి, గుగులోత్ హనుమ, బానోత్ సురేష్, బానోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొండితోక లత

**మధిర జూన్ 5 ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శు క్రవారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ మరియు కమీషనర్ వేణు కాదు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ లకు, శానిటేషన్ సిబ్బందికి మరియు మెప్మా సిబ్బంది కి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్ పర్సన్, కమీ షనర్ సిబ్బంది కి తగు సూచనలు తెలుపుతూ రీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు తప్పనిసరిగా ప్రతి మంగ ళవారం మరియు శుక్రవారంలు డ్రై డేలు నిర్వహించాలని, పట్టణములో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డ ఆఫీసర్ లు ఎప్పటి కప్పుడు వార్డ్‌లలో తిరుగుతూ ఉండాలని తెలిపినారు అలాగే పట్టణ ప్రజలు కూడా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమీషనర్ మరియు చైర్ పర్సన్ చెప్పడం జరిగింది. డ్రై డే కార్యక్రమము నిర్వహించేటపుడు ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ తెలిపినారు. ఈ సమావేశంలో మేనేజర్ రవీంద్ర కుమార్, మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# విద్య ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో బందీ కాకూడదు

### -పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

**బోనకల్,జూలై5,ప్రజా జ్యోతి:** విద్య వ్యాపారుల చేతుల్లో బందీ కాకూడదని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.మండల పరిధిలోని చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన కుమార్తె అఖిల వివాహం కానుకగా మండల సిపిఎం నాయకుడు కిలారు సురేష్ పుస్తకాలు, పలకలు బహుకరించారు. ఈ సందర్భంగా పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విద్య ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అనేకమంది మేధావులు తయారయ్యారని చరిత్ర చెబుతోందన్నారు.ప్రయివేటు పై మోజు వీడాలని తల్లిదండ్రులకు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు హితవు పలికారు.గుడుల అభివృద్ధి కంటే బడుల అభివృద్ధి పైనే అందరూ దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, బంధం శ్రీను, కిలారు సురేష్, చలమల హరికిషన్ రావు, బోయినపల్లి పున్నయ్య, బండి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా రాంరెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఖమ్మం టౌన్, జూలై 5, ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలో 27వ డివిజన్ స్థానిక శ్రీనివాస్ నగర్ ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ రాంరెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన జన్మదిన వేడుకలను బెజ్జం బాలగంగాధర్, ఎండి జానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల వెంక టేశ్వర్లు, సేవదాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె బడే మియా, 21 డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జం నవీన్, 20వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి ఉపేందర్, ఎస్ కే జానీ, పల్లి సుధాకర్, ఎత్తిమాళ్ళ గద్దయ్య, చింతల లక్ష్మణ్, పల్లి ఉదయ్ మరియు డివిజన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలని 3 వ రోజు రిలే నిరహర దీక్షలు




**ఖమ్మం లీగల్, జూలై 5, ప్రజా జ్యోతి:** అమల్లోకి వచ్చిన నూతన నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు న్యాయవాద సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ఖమ్మం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన రిలే నిరహార దీక్షలను న్యాయవాదులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాం దెడ్ల వెంకటలక్ష్మి, వనం కృష్ణ వేణి, పలివెల శ్రీ లక్ష్మి, తన్నీరు లలిత, దేవర కొండ కళ్యాణి, రుద్రాక్ష దుర్గా రాణి, వావిలాల ఆశ, బిల్లా క్రాంతి కుమారి నాయుడు, కనక దుర్గా, సుజాత చౌహాన్ వీరు రిలే నిరహర దీక్షను చేపట్టారు. న్యాయవాదులకు జడ్ పి చైర్మన్ లింగాల కమలరాజు న్యాయవాదులకు సంఘీ బావం తెల్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఏడు నూతల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్, బిచ్చాల తిరుమలరావు, ఓరుగంటి శేషగిరి రావు, చింతల వెంకట్, పఠాన్ అమీర్ ఖాన్, పి. దానయ్య, ఆర్ పావెల్, ఆకుల శేఖర్ బాబు, మేకల సుగుణరావు వెంకియా, మీసాల వెంకటేశ్వరరావు, పొట్ల పల్లి విప్లవ్ కుమార్ వివిధ లీగల్ సెల్ న్యాయవాదులు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండాలి

**ఖమ్మం టౌన్, జూలై 3 ప్రజా జ్యోతి:** పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. అభ్యుదయ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జల్లా లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంతో కలిసి పనిచేస్తానని తెలియజేసారు. కమర్తపు మురళి ఆహ్వానాన్ని గౌరవించి వారితో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కమర్థపు మురళి మాట్లాడుతూ జల్లా లక్ష్మీనారాయణకు రాష్ట్రంలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటాం అని తెలియజేశారు . ఇట్టి సమావేశంలో ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , ఖమ్మం నియోజకవర్గం పద్మశాలి



సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి విశ్రాంత సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల్ రావు , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ తదితరులు జల్లా లక్ష్మీనారాయణ ని స్వాగతించారు .

# రైతు బోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య నిందితుల అరెస్టు

**ఖమ్మం ప్రతినిధి, జూలై 5, ప్రజా జ్యోతి:** చింతకాని మండలం, ప్రొద్దుటూరు గ్రామం నకు చెందిన బోజేడ్ల ప్రభాకర్ తండ్రి. వీరభద్రయ్య, 48 సం.లు, కమ్మ, వ్యవసాయంకు ప్రొద్దుటూరు గ్రామ పొమ్మేరువు కు పక్కన గల తన 7 ఎకరాల. 10 గుంటల భూమి సమస్య పై, తన గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు ఇబ్బ%శీ%దులకు గురిచేస్తుండగా ది. 01-07-2024 నాడు ఖమ్మం చెరుకూరి మ్యాంగో గార్డెన్ దగ్గర పురుగుల మందు త్రాగి చనిపోయిన కేసు విషయంలో, ఈ రోజు అనగా ది. 05.07.2024 ఖానాపురం హవేలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ గారు కేసును విచారణ జరిపి, ఆతని చావుకు కారకులైనా ఈ క్రింద తెలుపబడిన వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పర్చనైనది.

1) పెంట్యాల నాగుల్ మీరా సైదేశ్వరరావు, వయస్సు 40 సంవత్సరాలు, కమ్మ, చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం

2) గుడిపూడి రజనీకాంత్, వెంకట నర్సయ్య, 42 సంవత్సరాలు, రియల్ ఎస్టేట్, వ్యాపారం R/o H.No.11-10-BU 0019 ఫ్లోట్ నం. 304, విజయ చంద్ర నివాసం ఖమ్మం,

3) వేల్పుల కోటయ్య, గోపయ్య, 68, చాకలి, ప్రొద్దుటూరు చింతకాని మండలం గ్రామం 4) మొగిలి శ్రీను, ముత్తయ్య, 40 సంవత్సరాలు, ఏరుకల, కూలీ, చింతకాని మండలం సెల్ ప్రొద్దుటూరు గ్రామం. 5) ఉద్దండ్ సాహెబ్, 40 సంవత్సరాలు, దూదేకుల, చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం

6) వేల్పుల నర్సిహ్మా రావు, కోటయ్య, 40 సంవత్సరాలు, చాకలి, అగ్రిల్, చింతకాని మండలం సెల్‌కి చెందిన ప్రొద్దుటూరు గ్రామం.

7)సైదులు,చిన్న హుస్సేన్, 35 సంవత్సరాలు, దూదేకుల, అగ్రిల్, చింతకాని మండలం సెల్‌కి చెందిన ప్రొద్దుటూరు గ్రామం. 8) మొగిలి మాధవరావు,సీతా రాములు, 36 సంవత్సరాలు, యెరుకల, చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామం ఇట్టి కేసులో ఇంకా కొంత మంది సాక్షులను విచారణ చేయవల్సి ఉన్నది మరియు ఇంకా కొంత మంది నేరస్తులను అరెస్టు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు కుర్చీలు బహూకరణ

**బోనకల్, జులై 5, ప్రజాజ్యోతి:** కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరావు మేనల్లుడు కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా కార్తీక్ అమ్మ మోనా కుమారి,అత్తయ్య స్వాతిల చేతుల మీదుగా రాయన్నపేట అంగనవాడి 2కేంద్రంలోని పిల్లలకు కూర్చునేందుకు కుర్చీలను బహూకరించారు. అంగన్వాడి వన్ కేంద్రంలో బాలిం తలు, గర్భిణీ స్త్రీలు కేంద్రంలోకి వెళ్ళేందుకు మెట్లు ఇబ్బందికరంగా ఉండడం,కిటికీ డోర్లు విరిగిపోయిన విషయాన్ని అంగన్వాడి టీచర్ మోనా కుమారి దృష్టికి



తీసుకువెళ్లగా, ఆమె వెంటనే స్పందించి త్వరలో మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో సమస్యలను తీర్చేందుకు ముందుకు వచ్చిన మోనా కుమారికి టీచర్ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయన్నపేట మాజీ సర్పంచ్ మారుపల్లి ప్రేమ్ కుమార్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరావు మండల టిడిపి నాయకులు మంద సురేష్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ యూనియన్ సిఐటియులో చేరిక

**ఖమ్మం, ప్రతినిధి, జూలై 5 ప్రజా జ్యోతి: ఖమ్మం :** ఎస్.పి.ఎం. షెడ్డులో పనిచేస్తున్న కార్మికులందరూ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వైజీ చేరినట్లు తెలియజేశారు. ఖమ్మం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ , విద్యుత్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.పుష్ప రాణి, కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, నల్లమోతు సీతయ్య వారి ఆధ్వర్యంలో యూనియన్ లో చేరారు. సభ్యులను యూనియన్ కండువా కప్పి సభ్యత్వము అందజేసి యూనియన్ లో చేర్చుకొనడం జరిగినది. వీరితో కమిటీగా నియమించడం జరిగినది. కమిటీ అధ్యక్షునిగా కే.రాజశేఖర్, కార్యదర్శిగా దావూద్, గౌరవ సలహాదారులుగా భూక్య శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కోటయ్య, ఖరీమ్, ఉపేందర్ ను నియమించారు.



